క్లుప్తంగా

బీమా తక్షణ సహాయం



మృతుడి కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న నాయకులు

జామి: మండలంలోని జె.డి.వలస గ్రామానికి చెందిన కొత్తపల్లి అప్పారావు అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు. ఆయన భార్య కోట లక్ష్మికి వైఎస్సార్ బీమా తక్షణ సహాయంగా వైఎస్సార్‌సీపీ మండల కన్వీ నర్ గొర్లె రవికుమార్ రూ.10 వేలు బుధవారం అందజేశారు. మిగతా రూ.90 వేలు నామినీ ఖాతాలో జమవుతాయని తెలిపారు. రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేష న్ డైరెక్టర్ సీహెచ్.సత్యారావు, గ్రామ పెద్దలు మెరపల సత్యం, గాడి కృష్ణ, రంభ కృష్ణ పాల్గొన్నారు.

అలరించిన అన్నమయ్య సంకీర్తనా గానం



అన్నమాచార్య కీర్తనలు ఆలపిస్తున్న కనకమహాలక్ష్మి

చీపురుపల్లి: ధర్మప్రచార వారోత్సవాల్లో భాగంగా స్థానిక కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో బుధవారం అన్నమాచార్య సంకీర్తనా గానం కార్యక్రమం నిర్వహించారు. ఏ.కనకమహాలక్ష్మి బృందం ఆలపించిన కీర్తనలు భక్తులను అలరించాయి. ఆలయ ఈఓ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రభుత్వం ఆదేశాల మేరకు అక్టోబర్ 15 నుంచి ధర్మప్రచార వారోత్సవాలు నిర్వహిస్తున్న ట్లు చెప్పారు. అందులో భాగంగానే రోజూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ నెల 28 వరకు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు.

వృద్ధాశ్రమానికి ఆర్థిక సహకారం



ఆశ్రమ నిర్వాహకుడికి నగదు అందజేస్తున్న దాత ఉషారాణి

చీపురుపల్లి: స్థానిక బాపూజీ వృద్ధాశ్రమంలో నిత్యన్నదాన పథకం నిర్వహణకు పట్టణంలోని విజయకాలనీకి చెందిన అంబ టి ఉషారాణి తన పుట్టినరోజు రూ.10 వేల ఆర్థిక సహకారం చేశారు. ఆశ్రమ నిర్వాహకుడు కోట్ల లక్ష్మణరావుకు వృద్ధాశ్ర మంలో బుధవారం నగదు అందజేశారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ అంబటి సుజాత, దాత కుటుంబ సభ్యు లు అంబటి నర్సింగరావు, కోటేశ్వరరావు, లోకేష్, మాధురి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం



ట్రస్టు బోర్డు సభ్యులకు నగదు అందజేస్తున్న కమలాకరరావు

చీపురుపల్లి: పట్టణంలోని కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం సమీపంలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి గరివిడి పట్టణానికి చెందిన మజ్జి కమలాకరరావు రూ. 1,00,016 విరాళం ప్రకటించారు. ఈమేరకు విరాళం డబ్బులను ట్రస్టు బోర్డు సభ్యు లు ఎస్.సన్యాసిరావు, శ్రీనివాస రెడ్డి, గంట్యా డ విష్ణు, అప్పికొండ ఆదిబాబు, ఎస్.వి.జి. శ్రీనివాసరావు, దాసరి రవి, డి.సీతారామ రా జుకు గరివిడిలో బుధవారం అందజేశారు. ట్రస్టు బోర్డు సభ్యులు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

దాబాల్లో మద్యం విక్రయిస్తే చర్యలు



సంతపేట జంక్షన్‌లోని దాబాలో తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్‌ఐ ముకుందరావు

లక్కవరపుకోట: దాబాల్లో మద్యం విక్రయించినా, మద్యం తాగేందుకు అనుమతి ఇచ్చినా దాబాల యజమానులపై కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ ముకుందరావు హెచ్చరించారు. మండలంలోని సంతపేట, గోల్డ్‌స్టార్ జంక్షన్, లక్కవరపుకోట జంక్షన్‌లోని దాబాల్లో పోలీస్ సిబ్బందితో కలిసి బుధవారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ దాబాల్లో మద్యం విక్రయాలకు అనుమతి లేదని, నిబంధనల ప్రకారం దాబాలు నడపాలని సూచించారు.

మోస్తరు వర్షం

గజపతినగరం: మండల కేంద్రం గజపతినగరంతో పాటు సమీప గ్రామాల్లో బుధవారం సాయంత్రం ఓ మోస్తరు వర్షం కురిసింది. కొద్ది రోజులుగా వర్షాలు లేక ఎండిపోతున్న చిరుపొట్టదశలో ఉన్న ఖరీఫ్ వరి పంటకు ఈ వర్షం ఊపిరి పోసిందని రైతులు చెబుతున్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యం



సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో జెడ్పీచైర్మన్ శ్రీనివాసరావు,ఎమ్మెల్యే కడుబండి,ఎమ్మెల్సీ రఘురాజు తదితరులు

- జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

జామి: అభివృద్ధి, సంక్షేమానికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమప్రాధాన్యం ఇస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రం లో గ్రామ సచివాలయం–2, రైతు భరోసా కేంద్రం నూతన భవనాలను ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు, డీసీసీబీ చైర్మన్ వేచలపు చినరా మునాయుడుతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వహించిన సభలో జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలన్నీ ఒకే చోట అందించేందుకు సీఎం జగన్ నెలకొల్పిన గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ప్రతీపేదవాడు ఆర్థికంగా అభివృద్ధి సాధిం చాలనే ఉద్దేశంతో అనేక సంక్షే మ పథకాల ను అమలు చేస్తున్నామని చెప్పారు.ఒక్క జామి మండల కేంద్రానికే 400 గృహాలు మంజూరు చేశామని, అలాగే వివిధ పథకాల రూపంలో సుమారు రూ.32 కోట్లు ప్రజల ఖాతాల్లో జమచేశామని తెలిపారు. జామి వారపు సంత అభివృద్ధికి, ప్రహరీ షెడ్లు నిర్మాణానికి తాగునీరు తదితర సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

అర్హతే ప్రామాణికం

ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్నామని తెలిపారు. పథకాల కోసం ఎవరి సిఫార్సులూ అవసరం లేదని, ఎవ రికీ రూపాయి లంచం ఇవ్వాల్సిన పని లేదని అన్నా రు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలకు లంచాలు ఇస్తే కాని పథకాలు మంజూరయ్యేవి కావని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వ సేవలన్నీ సచివాలయాల ద్వారా గ్రామాల్లోనే అందుతున్నా యన్నారు. రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ సబ్బవరపు అరుణ, జెడ్పీటీసీ గొర్లె సరయు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గొర్లె రవికుమార్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచారక్ గుడివాడ రాజేశ్వరరావు, డీసీసీబీ డైరెక్టర్ పొండ్రంకి సంజీవి, జామి మేజర్ పంచాయతీ సర్పంచ్ చిప్పాడ లక్ష్మి, ఉప సర్పంచ్ అల్లు పద్మ, మండల ప్రత్యేక అధికారి రామ్‌గోపాల్, తహసీల్దార్ జి.హేమంత్‌కుమార్, ఎంపీడీఓ సతీష్, మండల వ్యవసాయ అధికారి కిరణ్‌కుమార్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పేదల ఆర్థిక ప్రగతే లక్ష్యం



మహిళకు పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎంపీ చంద్రశేఖర్, ఎమ్మెల్యే అప్పలనరసయ్య

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే అప్పలనరసయ్య

దత్తిరాజేరు: పేదల జీవనప్రమాణాలు మెరుగుపరచడం, వారి ఆర్థిక ప్రగతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర సయ్య అన్నారు. మండలంలోని కె.కృష్ణా పురంలో గ్రామంలో బుధవారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహిం చారు. ఎంపీ, ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా, ఏమైనా సమస్యలున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పలువురు గృహాలు మంజూరు చేయాలని, గ్రామంలో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించాలని, తాగునీటి ,విద్యుత్ సమస్యలు పరిష్కరించా లని కోరారు. సమస్యలను రెండు నెలల్లో పరిష్కరిస్తామని ఎంపీ, ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నార ని చెప్పారు. సచివాలయ, గ్రామ వలంటీర్ల వ్యవస్థ వచ్చాక అర్హులకు పథకాలు ఇంటివద్దనే అందుతున్నాయని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వంలో అమలు చేసిన అరకొర పథకాలు సైతం అర్హులకు అందేవి కాదని, జన్మభూమి కమిటీలకు లంచాలు ఇస్తేనే మంజూరయ్యేవని గుర్తు చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు సుమల శ్రీనివాసరావు ,ఏఎంసీ చైర్మన్ ముత్యా లనాయుడు, ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, ఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రాపాక కృష్ణమూర్తి, పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షు డు మంత్రి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, పీ ఆర్ జేఈ రమ, ఏఓ అనురాధ, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత



బాధితుడికి చెక్కు అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

మెరకముడిదాం: మండలంలోని గర్భాం గ్రామానికి చెందిన సిరేల సూర్యనారాయణకు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సిఫార్సుతో సీఎం సహాయ నిధి నుంచి రూ.1,40,000 మంజూరైంది. సంబంధిత చెక్కును ఆయనకు సోమలింగాపురం గ్రామంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు మంగళవారం అందజేశారు. సూర్యనారాయణ ఇటీవల కుడికాలికి శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ప్రభుత్వం నుంచి తన వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం ఇప్పించేలా చూడాలని ఆయన గతంలో జెడ్పీ చైర్మన్‌ను కలిసి కోరాడు. జెడ్పీ చైర్మన్ స్పందిస్తూ సీఎం సహాయనిధికి సిఫార్సు చేయడంతో ఆర్థిక సహాయం మంజూరైంది. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి.రమణరాజు, నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, సత్తారు జగన్‌మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని హోమం



హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, పాడిపంటలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ గరివిడి మండలంలోని వెదుళ్లవలసలో గ్రామస్తులు బుధవారం రుద్రాభిషేకం,లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. మామిడి సూర్యనారాయణశాస్త్రి, సాయిగణేష్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుడివాడ తమ్మినాయుడు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

పాఠశాలలకు క్రీడాపరికరాలు



స్పోర్ట్స్ కిట్లు, వంటపాత్రలను పంపిణీ చేస్తున్న ఎంఈఓ విమలమ్మ

గజపతినగరం: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేలా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రోత్సహిస్తు న్నారని, అందులో భాగంగానే సర్కారు పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు ప్రభుత్వం స్పోర్ట్స్‌కి ట్లు సరఫరా చేసిందని ఎంఈఓ విమలమ్మ తెలిపారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం నుంచి మండలంలోని ఉన్న 54 ప్రభుత్వ పాఠశాలలకు స్పోర్ట్స్ కిట్లు, వంట పాత్రలను బుధవారం పంపిణీ చేశారు. వాహనాల ద్వారా వాటిని పాఠశాలలకు చేర్చారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి ఇంట ర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు క్రీడా పరికరాలను అందించిందని చెప్పారు. ఎంఈఓ–2 చక్రధర్, సీఆర్పీలు కె.ఆర్.ఎస్.రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి పూర్వ విద్యార్థుల సన్మానం



నరసింహమూర్తి మాస్టారు దంపతులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

చీపురుపల్లి: చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధి వంగపల్లిపేట ప్రాథమిక పాఠశాలలో 30 ఏళ్ల క్రితం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుడు పోలిశెట్టి నరసింహమూర్తి, రాణి దంపతులను పూర్వ విద్యార్థులు, యువత వంగపల్లిపేటలో బుధవారం సన్మానించారు. ఈసందర్భంగా పలువురు పూర్వవిద్యార్థులు మాట్లాడుతూ నరసింహమూర్తి మాస్టారు నిబద్ధతతే విధులు నిర్వర్తించడం వల్లే ఆయన ఏగ్రామంలో పని చేసినా ప్రత్యేక గుర్తింపు ఉండేదన్నారు. ఆరోజుల్లో విద్యార్థులకు ఉచితంగా నవోదయ శిక్షణ ఇవ్వడమే కాకుండా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందించేవారని చెప్పారు. గ్రామపెద్దలు పాల్గొన్నారు.

బస్సు యాత్రను విజయవంతం చేద్దాం



వైఎస్సార్‌సీపీ నాయకులతో సమావేశమైన ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

దత్తిరాజేరు: ఉత్తరాంధ్ర మంత్రుల సామాజిక సాధికారత బస్సుయాత్ర నియోజకవర్గ కేంద్రం గజపతినగరానికి శుక్రవారం మధ్యాహ్నం చేరుకుంటుందని, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చి విజయ వంతం చేయాలని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ కోరారు.మండల కేంద్రంలో జేసీ ఎస్ కన్వీనర్ మహదేవ్ ఫణీంద్రుడి నివాసం వద్ద మండలంలోని సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ ముఖ్యనాయ కుల తో బుధవారం రాత్రి ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని బస్సు యాత్రలో మంత్రులు వివరిస్తారని చెప్పారు. ఈయాత్రకు పార్టీ కార్యకర్తలు, ప్రజలు వచ్చేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని నాయకులకు సూచించా రు. ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు, వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్, పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు రాపాక కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులతో సమీక్ష



సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

శృంగవరపుకోట: మండలంలో ముషిడిపల్లి గ్రామంలో సచివాలయ ఉద్యోగులు, వివిధ శాఖల మండల అధి కారులతో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు బుధవారం పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. సచివాలయ ఉద్యోగులతో ఆయన మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వచ్చిన వినతులు, వాటికి అధికారు లు చూపిన పరిష్కారాలపై ఆరా తీశారు. అనంతరం గృహనిర్మాణాలు, జలజీవన్ మిషన్ పనులపై సమీక్షించారు. అర్హులు ఎవరైనా ఇల్లు, ఇంటి స్థలం అడిగితే వారి దరఖా స్తు ఖచ్చితంగా నమోదై ఉండాలని, సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల అర్హులకు పథకాలు అందకుంటే సంబంధిత సిబ్బందిపై చర్య లు తప్పవని హెచ్చరించారు. గ్రామ స్తులను ఉద్దేశించి మాట్లాడుతూ త్వరలో గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహిస్తామని, ప్రతీ గడపకు వచ్చి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామ ని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శేషుబాబు, తహసీల్దార్ డి.శ్రీనివాసరావు, వలంటీ ర్లు, గృహసారథులు, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ మండల అ ధ్యక్షుడు మోపాడ కుమార్, స్టేట్ ఫోక్ అకాడమీ డైరెక్టర్ వాకాడ రాంబాబు పాల్గొన్నారు.

తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి



కొత్తవలస మండలం చీడివలసలో వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

కొత్తవలస/లక్కవరపుకోట: వరి పంటకు సోకే తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. కొత్తవలస,లక్కవరపుకోట మండలాల పరిధిలోని చీడివలస, గొల్లలపాలెం, రేగ, సుందరయ్యపేట తదితర గ్రామాల్లో వరి పంట ను వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు కె.విజయ ఆధ్వర్యంలో వ్యవసాయ పరిశోధన కేంద్రం, ఏరువాక కేంద్రాల శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం.ఎం.శ్రీనివాసరావు,డాక్టర్ తేజేశ్వరరావు బుధవారం పరిశీలించారు. పంటను ప్రస్తుతం ఆకుముడత, దోమపోటు తెగుళ్లు ఆశించినట్లు గుర్తించారు. ఆకుముడత తెగులు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ మందును లీటరు నీటిలో 2 గ్రాములు కలిపి పిచికారీ చేయాలన్నారు. అలాగే ప్రస్తుతం గాలిలో తేమ,ఉష్ణోగ్రత అధికంగా ఉండడంతో దోమ పోటు ఎక్కువగా ఉందని, నివారణకు ఎకరానికి 120 గ్రాముల పైమెట్రోజైన్ మందును పిచికారీ చేయాలని సూచించారు. ఏడీఏ విజయ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు నేపథ్యంలో పంట ఎండిపోకుండా ఎకరానికి 200 లీటర్ల నీటిలో 2 కిలోల మల్టీకే మందును కలిపి పిచికారీ చేయాలన్నారు. వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి భరోసా



చీపురుపల్లిరూరల్(గరివిడి): రేగటి అగ్రహారం శిబిరంలో వైద్య సేవలపై మహిళలను ఆరాతీస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్



శృంగవరపుకోట: తలారిలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శనను తిలకిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



గుర్ల: నాగళ్లవలస శిబిరంలో వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు



శృంగవరపుకోట: తలారిలో ఓ మహిళ మెడికల్ రిపోర్టులను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు



మెంటాడ(గజపతినగరం రూరల్): లోగిశలో పౌష్టికాహార ప్రదర్శనను తిలకిస్తున్న జెడ్పీటీసీ తవుడు



దత్తిరాజేరు: పెదకాదలో వృద్ధుడికి కళ్లద్దాలు, మందులు అందజేస్తున్న ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు, నాయకులు



గంట్యాడ: లక్కిడాం ఆరోగ్య సురక్ష శిబిరంలో మాట్లాడుతున్న ఎంపీపీ హైమావతి



లక్కవరపుకోట: రంగాపురంలో వృద్ధుడికి మందులు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు పి.సూర్యనారాయణ మూర్తిరాజు (సురేష్‌బాబు), ఇందుకూరి రఘురాజు అన్నారు. జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో భాగంగా గజపతినగరం మండలంలోని లోగిశ గ్రామంలో, దత్తిరాజేరు మండలంలోని పెదకాద, గంట్యాడ మండలం లోని లక్కిడాం, గుర్ల మండలంలోని నాగళ్లవలస, గరివిడి మండలంలోని రేగటి అగ్రహారం, ఎస్.కోట మండలం తలారి, ఎల్.కోట మండలంలోని రంగాపురం గ్రామాల్లో, కొత్తవలస మండ ల కేంద్రంలో బుధవారం వైద్యశిబిరాలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు శిబిరాలను సందర్శించారు. వైద్యసేవలపై ప్రజలను ఆరా తీసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందజేశారు.శిబిరాల వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శన స్టాల్స్‌ను ప్రజాప్రతినిధులు తిలకించారు.

– సాక్షి నెట్‌వర్క్



కొత్తవలస : కొత్తవలస సచివాలయం-2 పరిధిలో నిర్వహించిన శిబిరంలో ఓపీ నమోదు చేస్తున్న వైద్య సిబ్బంది

ఘనంగా దేవీ నిమజ్జనోత్సవం



గంట్యాడలో దుర్గాదేవిని ఊరేగిస్తున్న భక్తులు



ఎల్.కోట మండలం మల్లివీడులో అమ్మవారి ఊరేగింపు



ఎల్.కోటలో అనుపోత్సవం సందర్భంగా మహిళల కోలాటం



గుర్లలో దేవీ విగ్రహం ఊరేగింపు

గుర్ల/గంట్యాడ/లక్కవరపుకోట: శరన్నవరాత్రి ఉత్సవాలు మంగళవారంతో ముగిశాయి. గ్రామాల్లో మండ పాల వద్ద ఏర్పాటు చేసిన దేవీ విగ్రహాలను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిమజ్జనం చేశారు. గుర్ల, గంట్యాడ, ఎల్.కోట మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాల్లో అమ్మవారి విగ్రహాలను మేళతాళాలు, తీన్‌మార్ డ్యాన్స్‌లు, కోలాటాల మధ్య ఊరేగించారు.

బహిరంగ సభను విజయవంతం చేయండి

గజపతినగరం: ఉత్తరాంధ్ర మంత్రుల సామాజిక సాధికారత బస్సు యాత్ర బహిరంగ సభ ఈనెల27వ తేదీన గజపతినగరంలోని మెంటాడ జంక్షన్‌లో ని ర్వహించనున్నట్లు వైఎ స్సార్‌సీపీ మండల అ ధ్యక్షుడు బూడి వెంక ట రావు, జెడ్పీటీసీ గా ర తవుడు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. బహిరంగ సభకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణతో పాటు ఉత్తరాంధ్ర మంత్రులు హాజరవుతారని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధితో పాటు జరిగిన సామాజిక న్యాయాన్ని మంత్రులు వివరించనున్నారని తెలిపారు. సభకు పార్టీ కా ర్యకర్తలు, నాయకులు, ప్రజలు తరలివచ్చి విజ యవంతం చేయాలని కోరారు.